భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము

సివిల్ అప్పీలు అధికార పరిధి

సివిల్ అప్పీలు నెంబరు. (లు) 8769/2017

(ఎస్.ఎల్.పి.(సి) నెంబర్. 17186/2017 నుండి వెలువడిన)

మెస్సెర్స్ ఐకామ్ టెలీ లిమిటెడ్ ... అప్పీలుదారు (లు)

వర్సెస్

మెస్సెర్స్ ఇఎంసి లిమిటెడ్ మరియు ఇంకొకరు ... ప్రతివాదు (లు)

ఉత్తర్వు

1. దాఖలు అనుమతించబడినది.
2. కక్షిదారుల , ప్రాజ్ఞ న్యాయవాదుల వాదనను మేము వినినాము.

3. అటువంటి వాదోపవాదనల పై ప్రస్తుత అప్పీలును ఈ క్రింది షరతులపై పరిష్కరించవల్సి యున్నదని మా యొక్క అభిప్రాయము:

(i) అప్పీలుదారుడైన మెస్సెర్స్ ఐకామ్ టెలీ లిమిటెడ్ , రూ.10 ,45,00,125/- మరియు రూ.9,18,24,577/-లకు బ్యాంక్ గ్యారంటీల చెల్లుబాటును , ఒక సంవత్సర కాలము వరకు పొడిగించవలెను;

(ii) తెలంగాణ రాష్ట్రము మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల హైదరాబాదు నందున్న హైకోర్టులో, ఆర్బిట్రేషన్ మరియు కన్సిలియేషన్ యాక్టు , 1996 నందలి సెక్షన్ 11కి

లోబడి పెండింగ్ లో ఉన్నదని చెప్పబడుతున్న అప్లికేషన్ నందు జారీ కాబోవు ఉత్తర్వులకు లోబడి, కక్షిదారులు వారి విభేధాలను ఆర్బిట్రేషన్ ద్వారా పరిష్కరించుకొనగలరు.

(iii) ఒక సారి ఆర్బిట్రేషన్ ప్రారంభమైనప్పుడు మాత్రమే ప్రతి వాదులు బ్యాంకు గ్యారంటీ చేత కవర్ అయిన మొత్తమును వడ్డీ లభించు అకౌంటుకు బదిలీ చేయవలసినదిగా ఆర్బిట్రేటరును ప్రార్థించ వచ్చును. అయితే , ఈ బదిలీ ఆర్బిట్రేటరు , తనకు ఉచితమని తోచిన షరతులు విధించుటకు లోబడి యుండును.

(iv) సవాలు చేయబడిన హైకోర్టు యొక్క తీర్పు మరియు ఉత్తర్వులలో పైన పేర్కొన్న మార్పులతో ప్రస్తుత అప్పీలు పరిష్కరించబడినది. కక్షిదారుల మధ్య వివాదము ఆర్బిట్రేషన్ చేయదగినదను అంశముపై , మేము ఏ విధమైన అభిప్రాయములను వ్యక్తపరచ లేదనుటకు, మేము స్పష్టము చేయుచున్నాము.

... న్యాయమూర్తి
(రంజన్ గొగోయి)

... న్యాయమూర్తి
(నవీన్ సిన్హా)

న్యూఢిల్లీ,
జులై, 07, 2017

**గమనిక :** స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు అతడు / ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలమునకు ఆంగ్లములో గల తీర్పు ప్రామాణికమైనది.